
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :102 పేజీలు 8 వెల : 5 శనివారం 17 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
విస్తృత రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రిక మరియు UM TV కేబుల్ Tv చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌ఛార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## కాకినాడలో పది బిలియన్ డాలర్ల పెట్టుబడి

**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మంత్రి లోకేశ్**

అమరావతి: ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఏఎం గ్రీన్ సంస్థ ముందుకొచ్చిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడుల వివరాలు వెల్లడిస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. కాకినాడలో ఏఎం గ్రీన్ కంపెనీ.. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయడంతోపాటు జర్మనీ, సింగపూర్, జపాన్‌కు ఎగుమతి చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. దేశం నుంచి తొలిసారి గ్రీన్ అమ్మోనియా ఎగుమతికి సన్నాహాలు జరుగుతున్నాయని.. 2030 నాటికి ఏఎం గ్రీన్ కంపెనీ ఉత్పత్తి ప్రారంభిస్తుందని తెలిపారు.

# ఏడాదిలో భూ సమస్యల్లేని రాష్ట్రం

**గత ప్రభుత్వ హయాంలో రికార్డుల వ్యవస్థ అతలాకుతలం**
**ఏడాదిలోగా సమగ్ర భూ సర్వే..**
**బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రికార్డులకు 'రాజముద్ర'**
**పాడి పరిశ్రమలో టెక్నాలజీ పరుగు**
**'పీ-4' విధానంతో పేదరికంపై యుద్ధం**
**మెగా సిటీలుగా విశాఖ, అమరావతి, తిరుపతి**
**నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**డబ్బు ఒక్కటే ఉంటే సరిపోదు.. మేనేజ్‌మెంట్ స్కిల్స్ కూడా ఉండాలి. ఐదు ఎకరాల్లో ఒక రైతు అరకొర పంటనే పండించగలిగితే.. నైపుణ్యం ఉన్న వ్యక్తి అద్భుతాలు సృష్టిస్తాడు. అలాంటి విజ్ఞానాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్తాం.**





తిరుపతి: 'గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల వ్యవస్థను పూర్తిగా అతలాకుతలం చేశారు. యథేచ్ఛగా 22ఏ జాబితాలో చేర్చి గందరగోళం సృష్టించారు. ఆ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా ఏడాదిలోగా సమగ్ర సర్వే పూర్తి చేసి, రికార్డులకు క్యూఆర్ కోడింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో 'రాజముద్ర' వేస్తాం. ఇకపై భూ రికార్డులను ట్యాంపరింగ్ చేయడం ఎవరి తరమూ కాదు. 2027 నాటికి రాష్ట్రంలో భూ సమస్య అనేదే లేకుండా చేయడం నా ముందున్న అతి పెద్ద బాధ్యత' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సొంతూరు నారావారిపల్లెకు వచ్చిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలపై కీలక విషయాలను వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

**రికార్డుల ప్రక్షాళనే కలెక్టర్ల ప్రథమ కర్తవ్యం**

'భూ సమస్యల పరిష్కారం ఒకరోజుతో అయ్యేది కాదు. అందుకే వన్ ఇయర్ ప్రోగ్రాం పెట్టుకున్నాం. ఇందుకోసమే కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు పనిచేయాలి. వచ్చే ఏడాది కాలం వారికి వేరే పని లేదు. ప్రతి నెలా 9వ తేదీన నేనే స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తా. ఎక్కడైనా తప్పు జరిగితే కఠిన చర్యలుంటాయి. శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నాం. సంపదసృష్టించడం ఎంత ముఖ్యమో.. ఆర్థిక అసమానతలు తగ్గించడం అంతే ముఖ్యం. సంపన్నులు తమ గ్రామాలపై మమకారం పెంచుకున్నప్పుడే సమసమాజం సాధ్యమవుతుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీని నిర్మించేందుకు.. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం (పీ-4) విధానం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం. పేదరికం నుంచి బయటపడి ఉన్నత స్థాయికి వెళ్లిన వారు తమ ఊళ్లను, పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలను పీ-4 ద్వారా దత్తత తీసుకున్నారు. మేనేజ్‌మెంట్ స్కిల్స్ నేర్పించి, వారి ఆదాయం పెంచేలా తీర్చిదిద్దాలి.నారావారిపల్లెలోని నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో బొజ్జల సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, అమరనాథరెడ్డి, దగ్గుమళ్ల ప్రసాద్, గాలి భానుప్రకాష్, షణ్ముగరెడ్డి

**పాల దిగుబడి పెంపు..**

వ్యవసాయ అనుబంధ రంగమైన పాడి పరిశ్రమలో టెక్నాలజీ వాడకం వల్ల అద్భుత ఫలితాలు వస్తున్నాయి. కృత్రిమ గర్భధారణ ప్రక్రియలో సరికొత్త ప్రయోగాలు చేశాం. దీనివల్ల పశువుల సంఖ్య వృద్ధి చెందడమే కాకుండా పాల దిగుబడి గణనీయంగా పెరిగింది. గతంలో సగటున 5.7 లీటర్లు ఉన్న దిగుబడి, ఇప్పుడు 8.8 లీటర్లకు పెరిగింది. అంటే ఉత్పాదకత 33 శాతానికి పైగా పెరిగింది. వ్యవసాయంలోనే కాదు, పాడి పరిశ్రమలోనూ డ్రోన్లను వాడుతున్నాం. ఇది పనిని సులభతరం చేయడమే కాకుండా కచ్చితమైన ఫలితాలను ఇస్తోంది.

**భూగర్భ జలాల్లో 'ప్లస్ 3' లక్ష్యం**

వర్షాకాలం ముగిసే సమయానికి రాష్ట్రంలోని భూగర్భ జలమట్టం భూమికి 3 మీటర్ల లోపలే ఉండాలన్నది లక్ష్యం. భూగర్భ జలాలు గరిష్ఠంగా మైనస్ 8 మీటర్ల కంటే తక్కువకు వెళ్లకుండా అధికారులు చూడాలి. కృష్ణా జలాలను రాయలసీమకు తరలించి, హంద్రీనీవా ద్వారా చిత్తూరు జిల్లాలోని చెరువులను నింపుతాం. హంద్రీనీవా, గండికోట, కండలేరు వంటి ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించి, చిత్తూరు జిల్లాలోని జలాశయాలను నింపుతాం.

**ముఖ్యాంశాలు ఇవి..**

సౌర విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ స్టోరేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాం.
రసాయనాల్లేని సాగును ప్రోత్సహిస్తున్నాం. పంటలకు జియో ట్యాగింగ్, సర్టిఫికేషన్ ఇస్తాం.
రూ. పది వేల కోట్లతో రోడ్లను నిర్మిస్తున్నాం.
మన సంస్కృతే మన గుర్తింపు
పండగ అంటే కేవలం ఆటపాటలే కాదు.. మనతో పుట్టిన వాళ్లు, ఊర్లో ఉన్న బంధుమిత్రులు ఎలా ఉన్నారో చూసి, తోచిన సాయం చేయడం.
మనం ఎక్కడి నుంచి వచ్చామో ఆ మూలాలను ఎప్పుడూ మరవకూడదు. అందుకే 17 ఏళ్ల క్రితం నా భార్య భువనేశ్వరి తీసుకున్న నిర్ణయం మేరకు ఏటా సంక్రాంతికి మా కుటుంబం అంతా సొంతూరికి వచ్చి పండగ చేసుకుంటున్నాం" అని సీఎం వివరించారు.

**నారావారిపల్లెలో గ్రామదేవత నాగాలమ్మకు పూజలు చేస్తున్న సీఎం చంద్రబాబు దంపతులు. చిత్రంలో నారా, నందమూరి కుటుంబ సభ్యులు**

**సొంతూరి రుణం తీర్చుకుంటా..**

'నేను పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు స్వర్ణ నారావారిపల్లె లక్ష్యంతో పనిచేస్తున్నాం. గ్రామాల్లో చెత్తను సేకరించడం ఇప్పటికే 100% పూర్తి చేశాం. తడి చెత్త నుంచి నాణ్యమైన ఎరువు తయారు చేస్తాం. పొడి చెత్తలో 50 శాతాన్ని పునర్వినియోగం చేస్తాం. తద్వారా సంపదను తిరిగి సృష్టిస్తాం. మిగిలిన చెత్తను పర్యావరణానికి హాని కలగకుండా పవర్ జనరేషన్ కోసం ఉపయోగిస్తాం. డ్రైనేజీ నుంచి వచ్చే లిక్విడ్ వేస్ట్‌ను కూడా శాస్త్రీయంగా శుద్ధి చేస్తాం. ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తాం. సిమెంట్ రోడ్లు, హైవే కనెక్టివిటీతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం' అని సీఎం పేర్కొన్నారు.

**జనాభా తగ్గుదలపై ఆందోళన..**

జనాభా తగ్గుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత ఏర్పడకుండా ఉండేందుకు 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని వెల్లడించారు. "యువ జంటలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? సంతానం విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? అనే అంశాలపై మేం అధ్యయనం చేస్తున్నాం. యువతను ప్రోత్సహించేలా త్వరలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం. తిరుపతికి వచ్చే భక్తులు హోటళ్లకే పరిమితం కాకుండా, గ్రామీణ వాతావరణాన్ని ఆస్వాదించేలా 'హోమ్ స్టే' విధానాన్ని తీసుకువస్తున్నాం. స్థానికులు తమ ఇళ్లలో పర్యాటకులకు వసతి కల్పించేలా ప్రోత్సహిస్తాం" అని ఆయన తెలిపారు.

**వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతి**

'తిరుపతిని ప్రముఖ వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా మారుస్తాం. వేంకటేశ్వరస్వామి సన్నిధిలో పెళ్లి చేసుకోవడానికి మించిన భాగ్యం ఉండదు. తిరుపతి సిటీ ఆఫ్ ట్యాంక్స్.. విజయవాడ సిటీ ఆఫ్ కెనాల్స్.. విశాఖ సిటీ ఆఫ్ బీచెస్.. ఈ మూడు నగరాలను మెగాసిటీలుగా అభివృద్ధి చేస్తాం' అని సీఎం అన్నారు.

**ఏఐ డాక్టర్లు.. హెల్త్ స్కోర్**

"రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా చేపట్టిన 'సంజీవని' ప్రాజెక్టు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుంది. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నాం. వ్యాధి రాకముందే నివారించడం, రియల్ టైమ్ మానిటరింగ్, తక్కువ ఖర్చుతో వైద్యం అనే మూడు సూత్రాల లక్ష్యంతో దీన్ని రూపొందించాం
. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పనిచేసే డాక్టర్లు, న్యూట్రిషన్ సలహాలు, చికిత్స అన్నీ ఒకే వేదికపైకి వస్తాయి. సిబిల్ స్కోర్ తరహాలో ప్రతి పౌరుడికీ వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి 'హెల్త్ స్కోర్' కేటాయిస్తాం. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తాం.

అనారోగ్య ముప్పు ఉన్నవారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి, సాధారణ ప్రజలకు ఏడాదికి ఒకసారి సమగ్ర పరీక్షలు చేస్తాం. వ్యాధి ముదరకముందే గుర్తించి చికిత్స అందించడమే దీని ఉద్దేశం. ఇది కుప్పంలో ఇప్పటికే విజయవంతమైంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో అమలు
చేస్తున్నాం. 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాకారం చేస్తాం" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



ముంబై: భారతీయులకు బంగారానికి విడదీయరాని అనుబంధం ఉంది. బంగారం అంటే ఇష్టపడని భారతీయుడు ఉండడంటే అతిశయోక్తికాదు. ఏ శుభకార్యం జరిగినా కూడా బంగారు ఆభరణాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఏడాది క్రితం లక్ష రూపాయలకు దిగువన ఉన్న బంగారం ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ప్రస్తుతం స్వచ్ఛమైన బంగారం ధర
రూ.1,43,620 దగ్గర ట్రేడ్ అవుతోంది. గత కొద్దిరోజుల నుంచి చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు శుక్రవరాం స్వల్పంగా తగ్గాయి. బంగారం కొనాలనుకునే పేద, మధ్య తరగతి వారికి ఊరటను మాత్రం ఇవ్వడం లేదు. శుక్రవారం బంగారం ధరల విషయానికి వస్తే.. పది గ్రాముల 24, 22,18 క్యారెట్ల బంగారంపై వరుసగా రూ.220, రూ. 200, రూ.170లు తగ్గింది. ప్రస్తుతం దేశీ మార్కెట్‌లలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,620 పలుకుతోంది. అలాగే పది గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.1,31,650 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,07,720 వద్ద ట్రేడ్ అవుతోంది.



## ధరణి, భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

**నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం**

**మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి**

యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది.

2లో..

## లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన



**నిరుద్యోగ యువత.. రాజకీయ పార్టీల చేతిలో ఆయుధాలుగా మారొద్దు**

ఇప్పటికే 70వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలు
నిరుద్యోగులతో ఆడుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం
కోర్టు కేసులతో నియామకాలను అడ్డుకునే యత్నాలు
వారి ఉద్యోగాలు పోవడంతోనే మీకు ఉద్యోగాలు
నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి

2లో..

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

**పలు అభివృద్ధి ఇకార్యక్రమాలకు శ్రీకారం**

**వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి**



ముఖ్యమంత్రితో పాటు అదే సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. మొత్తం రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పొంగులేటి వెల్లడించారు.

2లో..

## 299లకే మేడారం ప్రసాదం

**తెలంగాణ ఆర్టీసీ వినూత్న సేవ**

రూ.299 చెల్లిస్తే చాలు వద్దకే మేడారం అమ్మవార్ల ప్రసాదాన్ని తీసుకొచ్చి ఇవ్వనుంది. దేవాదాయ శాఖ సహకారంతో మేడారం అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని ఇంటి వద్దకే పంపించాలని టీజీఎస్ ఆర్టీసీ భావించింది. ఈ ప్రసాదం ప్యాకెట్‌లో సమ్మక్క, సారలమ్మ దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు కుంకుమ వంటివి ఉంటాయి.



2లో..

# 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

ఖమ్మం:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం మద్దులపల్లిలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు మంత్రి పొంగులేటి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. అదే రోజున పాలేరు నియోజకవర్గంలోనూ పర్యటిస్తారని మంత్రి పేర్కొన్నారు. మద్దులపల్లిలో జేఎన్టీయూ ఫౌండేషన్, నర్సింగ్ కాలేజ్, మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, కూసుమంచిలో 100 పడకల ఆస్పత్రి, మార్కెట్ యార్డ్ ప్రారంభం సహా ఎన్నో కార్యక్రమాలను సీఎం ప్రారంభిస్తారని పొంగులేటి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రితో పాటు అదే సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొంటారని తెలిపారు. మొత్తం రూ.362 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పొంగులేటి వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశం కూడా ఇక్కడే జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సీఎం మాట్లాడతారని మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడే తాము ప్రజల్లో తిరగడం లేదని..

నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్నామని పొంగులేటి స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలా ఎన్నికలప్పుడు బొమ్మ చూపెట్టే ప్రభుత్వం కాదని.. తమ సర్కార్ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ హైదరాబాద్‌లో తప్ప బయట ఎక్కడా కేబినెట్ సమావేశం జరగలేదని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 18న మొట్టమొదటిసారిగా మేడారంలో కేబినెట్ మీటింగ్ జరగనుందన్నారు. కాకతీయుల నాటి రాతి కట్టడాలను తమ ప్రభుత్వం మేడారంలో ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. ఆరోజు ఉదయం కొత్తగా ఏర్పాటుచేసిన రాతి కట్టడాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అన్నారు. కుంభమేళా కంటే అద్భుతంగా మేడారం జాతర ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. గడువు పూర్తయిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## పోచారం ఇంకా బిఆర్ఎస్‌లోనే ఉన్నాడని అంటారా?

నిజామాబాద్: చట్టసభల గౌరవాన్ని హక్కులను రక్షించాల్సిన అసెంబ్లీ స్పీకర్ భక్షకుడుగా మారడం శోచనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. స్పీకర్ జడ్జిమెంట్ రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పునివ్వడం రాష్ట్ర చట్టసభల గౌరవాన్ని దిగజార్చిందని అన్నారు. నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ ఫిరాయింపు చేసినప్పటికీ, అనర్హత వేటు వేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా మారిందని అభిప్రాయ పడ్డారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం స్పష్టంగా ఉన్నా, దాన్ని అమలు చేయడంలో స్పీకర్ నిర్లక్ష్యం, ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అవలంబిస్తున్న ఈ అనైతిక రాజకీయ విధానం ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ బీ ఫామ్ కింద గెలిచి, మంత్రిగా ఉన్నత పదవులు అనుభవించి, కాంగ్రెస్ పార్టీ లోకి ఫిరాయించిన పోచారం తాను బీఆర్ఎస్ కొనసాగుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిజంగా బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు తన చిత్తశుద్ధిని చాటాలని డిమాండ్ చేశార. జీవిత చరమాంకంలో ఉన్న విలువ తీసుకోవద్దని పోచారానికి హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా

ముందుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మరోసారి వంచించిందని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం మరో ప్రజావ్యతిరేక నిర్ణయంగా మారిందని ఆరోపించారు. బీసీ వర్గాల హక్కులను కాలరాసేలా తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో, వారి ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారతాయని, కాంగ్రెస్ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానానికి బీసీ లు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు. వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారామె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క - సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క - సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క - సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణ త్యాగాలతో సాధించుకున్నామని.. కానీ బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ పాలకులు ఆడుకున్నారని మండిపడ్డారు. ఈ పాలనలో వారు.. వారి స్వప్రయోజనాలే చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఓపిక నశించిన యువత.. కేసీఆర్‌ను ఇంటికే పరిమితం చేశారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. శుక్రవారం శిల్పకళా వేదికలో కొలువుల పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకుల ఉద్యోగాలు పోతేనే మీకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకూడదని కోర్టుల్లో కేసులూ వేశారన్నారు. అన్ని అవరోధాలు అధిగమించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 నియమకాలు చేపట్టలేదన్నారు. గతంలో నియామక పరీక్షలు కూడా సరిగా నిర్వహించ లేదని గుర్తు చేశారు. నిరుద్యోగులు తమ విలువైన సమయం కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించామని



తెలిపారు. ఇప్పటి వరకు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గతంలో అర్హత లేనివారికి టీజీపీఎస్సీలో కీలక ఉద్యోగాలు ఇచ్చారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చేశారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు ఊడగొట్టి.. తమకు ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని యువత తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల్లో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన 1,370 మందికి నియమక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందజేశారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదని, పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. పేపర్లు లీకవ్వడం, మళ్లీ పరీక్షలు నిర్వహించడం మరో బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతను దెబ్బతీశారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించాం. గ్రూప్-1 నియామకపత్రాలు ఇచ్చే సమయంలో కూడా కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించాం. ఉద్యోగాలు ఇవ్వడం మాకు బాధ్యత.. మీకు జీవితం. ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడం కాదు.. ఒక భావోద్వేగం. అందరికీ విద్య అందుతుంది.. కానీ, నాణ్యమైన విద్య అందడం లేదు. ప్రైవేటు పాఠశాలల మీద ప్రజలకు ఎందుకు విశ్వాసం పెరిగింది? లక్షల మంది ఇంజినీరింగ్ చేసి బయటకు వస్తున్నా.. అందరికీ ఎందుకు ఉద్యోగాలు రావట్లేదు? జాబ్ మార్కెట్‌లో అవకాశాలు ఉన్నా స్కిల్ లేక అందుకోలేకపోతున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మీరు ప్రయత్నించాలి. ఒకప్పుడు పేదరికం పోగొట్టడానికి

భూములు ఇచ్చే వాళ్లం. ఇప్పుడు ఇవ్వడానికి భూములు లేవు.. నాణ్యమైన విద్యను మాత్రమే అందించగలం. విద్య ఒక్కటే పేదరికాన్ని పోగొడుతుంది. కులం, డబ్బు, అధికారంతో కాదు.. విద్యతోనే గౌరవం వస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలి. రాబోయే రోజుల్లో అన్ని ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తా.. రాజకీయపార్టీల చేతుల్లో ఆయుధాలుగా మారొద్దు. ఎవరూ మనకు చెప్పాల్సిన అవసరం లేదు.. నాకు సంపూర్ణ అవగాహన ఉంది. ప్రభుత్వంలోనే కాదు.. ప్రవేటు రంగంలో కూడా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా యువతను తీర్చి దిద్దే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి తదిరులు పాల్గొన్నారు.

# ధరణి,భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

**నిందితుల నుంచి**

**రూ.63.19లక్షల నగదు స్వాధీనం**

**మరో 9 మంది పరారీలో ఉన్నట్టు**

**పోలీసుల వెల్లడి**



వరంగల్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు.

మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం ప్రకటించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## సంక్రాంతి సెలవుల ముగింపు

నల్లగొండ,: సంక్రాంతి సంబురాల ముగింపుతో పల్లెలకు వెళ్లిన వారు ఇళ్లకు చేరే సమయం ఆసన్నమైంది. శని, ఆదివారాల్లో నగరాలకు బయలుదేరనున్నారు. ఈ క్రమంలో రోడ్లు జామ్ కాకుండా, ట్రాఫిక్ చిక్కులు ఏర్పడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీని తగ్గించేందుకు నల్గొండ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల, పెద్ద కాపర్తి వద్ద

÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ పనులు జరుగుతుండటతంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.దారి మళ్లింపు వివరాలు ఇలావున్నామి. గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను గుంటూరు, మిర్యాలగూడ, హాలియా, కొండమల్లేపల్లి,చింతపల్లి,మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలలను మాచర్ల,నాగార్జునసాగర్, పెద్దవూర,కొండపల్లేపల్లి, చింతపల్లి-మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తారు. నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను నల్లగొండ,మాల్రిగూడ బై పాస్ -మునుగోడు , నారాయణపూర్- చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్ తరలిస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను కోదాడ- హుజూర్‌నగర్-మిర్యాలగూడ-హాలియా-చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్ మళ్లించారు. ఎన్. హెచ్ 65 విజయవాడ -హైదరాబాద్ రహదారి పై చిట్యాల,పెద్దకాపర్తిలో ప్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నందున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుంచి భువనగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగుతుంది.ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయవాడ, హైద్రాబాద్ పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్రయాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.

## కన్యాకుమారిలో రోడ్డు ప్రమాదం

**లక్సెట్టిపేటకు చెందిన దంపుతల దుర్మరణం**

మంచిర్యాల: తమిళనాడులోని కన్యాకుమారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన దంపతులు మరణించారు. అయ్యప్ప మాల ధరించిన వారు.. శబరిమలకు వెళ్లొస్తుండగా ఈ దారుణం జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన పాలకుర్తి సత్యనారాయణ (63), రమాదేవి (59) జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించిన ఈ దంపతులు జనవరి 8వ తేదీన ఓ ప్రైవేటు సర్వీస్‌లో శబరిమల దర్శనానికి వెళ్లారు. జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగి బయల్దేరారు. ఈ క్రమంలో కన్యాకుమారి సమీపంలో బైపాస్ రోడ్డులో బస్సును ఆపారు. అక్కడ సముద్ర స్నానం చేసుకుని దేవాలయాలు సందర్శించుకుని బస్సు దగ్గరకు వస్తుండగా వారికి ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కన్యాకుమారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా, వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి

చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

## కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

కోనసీమడాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగించారు. జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసారు. ఈ ఉత్సవం కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలిరానున్నాయి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా వచ్చాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

హన్మకొండ:హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం

గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగాతీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

## జాతర్లలో వివిధ అంగళ్లపై అధిక మొత్తంలో బలవంతపు వసూలు పాల్పడుతున్న ఆలయ ధర్మకర్తలు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి




ఎమ్మిగనూరు పట్టణంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుపుకునే రథోత్సవం ( జాతర) రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. వివిధ రకాల క్రీడల పోటీలు, ఎడ్ల పందాలు, బండలాగే పోటీల నిర్వహణతో, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచడం మాత్రమే కాదు, ఈ ప్రాంత సంస్కృతిని సజీవంగా ఉంచగలుగుతూ ఉంది. దాదాపు నెల రోజులు పైగా జరుపుకునే ఈ జాతరలో ఎద్దుల బండ్లు, చక్రాలు, ఇరుసులు, మొదలగు వ్యవసాయ పనిముట్ల తో పాటు, గాజుల అంగళ్లు, బొమ్మల ఆంగల్లు, మిఠాయి అంగళ్లు వేసుకుని 'తేరు బజారు' లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని పొట్ట నింపుకునే దానికి వచ్చిన వారి నుండి 'ఉత్సవ కమిటీ' పేరుతో జరుపుతున్న బలవంతపు వసూళ్లను వెంటనే నిలిపివేయాలి. పేద వ్యాపారులను దోచుకోవడం ఆపివేయాలి. రథోత్సవ నిర్వహణకు చందాలు అవసరం అవుతాయి అంటూనే 'ఉత్సవ కమిటీ' పేరుతో 'తేరు బజారు' లో అంగడి స్థలం పట్టుకున్నందుకు గత సంవత్సరం 3000 ఇచ్చినవాళ్లు 6000, 4000 ఇచ్చినవాళ్లు 8000 ఇచ్చేటట్లయితేనే అంగళ్లు వేసుకోండి లేదంటే లేదు అంటూ బలవంత పెట్టడం చట్టరీత్యా నేరం. 1. ఊరు ఉమ్మడి భూమి అయినటువంటి 'తేరు బజారు' అటు ఆలయ కమిటీకి గాని, ఇటు ఎండోమెంట్కు గాని సంబంధం లేదు, అంటూ 'ఉత్సవ కమిటీ' పేరుతో బలవంతపు వసూళ్లు చేయడానికి ఆ కమిటీకి ఉన్న చట్టబద్ధత ఏమిటని ? ప్రశ్నిస్తున్నాం.

2. బ్రహ్మోత్సవాల నిర్వహణ పేరుతో అంగళ్ళ నుంచి వసూలు చేసిన మొత్తానికి ఇచ్చినటువంటి రసీదులో "కుర్నీ కులస్తుల అభివృద్ధి కొరకు" అని ముద్రించి ఉన్నది. కుర్నీ కులస్తుల అభివృద్ధి కోసమే అయితే 'కుర్ని దైవాచార సంఘము', 'కుర్నీ ఉద్యోగుల సంఘము', ప్రభుత్వాలు ఉన్నాయి. ఇక రథోత్సవ నిర్వహణ కోసమే అయితే రథోత్సవములో పాల్గొనే పుర ప్రముఖుల నుంచి చందాలు సేకరించవచ్చు. ఇలా బడుగు జీవుల పై భారం మోపడం సరికాదు. 3. ఇలా పేద వ్యాపారులను, బడుగు జీవులను అడిగినంత ఇవ్వాల్సిందేనని బలవంత పెట్టడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమే అవుతుంది.

4. ఇటువంటి దుశ్చర్యలపై పట్టణ పోలీసులు, స్థానిక మునిసిపాలిటీ యంత్రాంగము, శాసనసభ్యులు వెంటనే స్పందించి, బలవంతపు వసూళ్లను నియంత్రించాల్సి ఉంది అని మానవ హక్కుల వేదికగా మేము ప్రశ్నిస్తున్నాం. 5. దాదాపు నెలన్నర రోజులకు పైగా తాత్కాలిక అంగళ్లు వేసుకున్న వ్యాపారస్తుల మరియు జాతరకు వచ్చే ప్రజల అవసరాల నిమిత్తం 'ఉమ్మడి మల,మూత్ర విసర్జనశాల' సోమేశ్వర సర్కిల్ వద్ద ఉండేది దాన్ని కూల్చివేసినప్పుడే దాని అవసరం, ఆవశ్యకత గురించి అప్పటి కమిషనర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లాం. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి అక్కడ 'ఉమ్మడి మల,మూత్ర విసర్జనశాల' పునర్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది ఇలాగే కొనసాగితే ఎమ్మిగనూరు జాతర సంస్కృతి నీరుగారే అవకాశం ఉంది. వివిధ రంగాల వాళ్లు జాతరలో పాలుపంచుకునే మౌలిక వసతులను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై నే ఉంది.

# నిజాయతీకి దక్కిన విజయం.. సీఎం చంద్రబాబు పై కేసు కొట్టివేత హర్షణీయం.

**ప్రజాస్వామ్యానికి ఇది శుభపరిణామం**

**న్యాయవ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగింది.**

**మైనార్టీ మండల అధ్యక్షులు మోహిన్.**

హొళగుంద,ఉదయం న్యూస్:



రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కేసు పెట్టివేత హర్షణీయమని మైనారిటీ మండల అధ్యక్షులు మోహిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది నిజాయితీకి దక్కిన విజయమన్నారు అంతే కాకుండా న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూసిన శక్తులకు ఈ తీర్పు ఒక చెంపపెట్టు అన్ని చెప్పారు. చంద్రబాబు నాయుడు దశాబ్దాల రాజకీయ జీవితం మచ్చలేనిదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్షతో గత ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసును గౌరవ న్యాయస్థానం కొట్టివేయడం ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. అలాగే కేవలం రాజకీయంగా దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే గత ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేసి, అక్రమ కేసులతో వేధించింది. ఎన్ని కుట్రలు పన్నినా,ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా చివరికి సత్యమేద జయించిందని తెలియజేశారు. ఈ తీర్పుతో చంద్రబాబు నాయకత్వం పై ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత బలపడిందని,న్యాయస్థానాలు ఎప్పుడూ సత్యం పక్షానే ఉంటాయని ఈ ఘటనేనిరూపించిందన్నారు.

## హలో కామ్రేడ్...చలో ఖమ్మం......సిపిఐ

**సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి విస్తృత ప్రచారం..**

ఉదయం న్యూస్: దేవనకొండ జనవరి 16



సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో నిర్వహించబోతున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దేవనకొండ పట్టణంలో సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ఈనెల 18వ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాలను వంద సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి తరలిరావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశంలో రైతులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు కొత్త కొత్త చట్టాలు తీసుకొచ్చి ప్రైవేట్ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ బహిరంగ సభ భవిష్యత్తు ఉద్యమాలకు వేదిక కానున్నదని పిలుపునిచ్చారు. కావున ఖమ్మం నగరంలో ఈనెల 18వ తారీకున జరిగే భారీ బహిరంగ సభకు దేవనకొండ మండలం నుండి రైతులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు తదితరులు పాల్గొన్నారు.


## నిజాయతీకి దక్కిన విజయం.. సీఎం చంద్రబాబు పై కేసు కొట్టివేత హర్షణీయం.

**ప్రజాస్వామ్యానికి ఇది శుభపరిణామం**

**న్యాయవ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగింది.**

**మైనార్టీ మండల అధ్యక్షులు మోహిన్.**

హొళగుంద,ఉదయం న్యూస్:



రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కేసు పెట్టివేత హర్షణీయమని మైనారిటీ మండల అధ్యక్షులు మోహిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది నిజాయితీకి దక్కిన విజయమన్నారు అంతే కాకుండా న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూసిన శక్తులకు ఈ తీర్పు ఒక చెంపపెట్టు అన్ని చెప్పారు. చంద్రబాబు నాయుడు దశాబ్దాల రాజకీయ జీవితం మచ్చలేనిదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్షతో గత ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసును గౌరవ న్యాయస్థానం కొట్టివేయడం ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. అలాగే కేవలం రాజకీయంగా దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే గత ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేసి, అక్రమ కేసులతో వేధించింది. ఎన్ని కుట్రలు పన్నినా,ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా చివరికి సత్యమే జయించిందని తెలియజేశారు. ఈ తీర్పుతో చంద్రబాబు నాయకత్వం పై ప్రజల్లో ఉన్న నమ్మకం మరింత బలపడిందని,న్యాయస్థానాలు ఎప్పుడూ సత్యం పక్షానే ఉంటాయని ఈ ఘటనేనిరూపించిందన్నారు.

## రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు !

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘా చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్టాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా

దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి.




## వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు చేస్తున్న సిసిఐ సందర్శించారు ఎమ్మెల్యే బివి. జైనాగేశ్వర్ రెడ్డి రెడ్డి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డును గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సందర్శించి, ప్రభుత్వం సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అధినాయకులు గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులకు న్యాయమైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచే కొనుగోళ్లు జరిపి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ" ఇన్‌పుట్ సబ్సిడీలు, ఉల్లి పంటలకు ఊరటగా నష్ట పరిహారం, మద్దతు ధర కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్, టౌన్ బ్యాంక్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్ గారు, పట్టణ మరియు మండల నాయకులు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు ఉదయం ప్రతినిధి

మన ఊరు -- మన సంక్రాంతి సంబరాల కార్యక్రమములో భాగంగా కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలం కలసపాడు గ్రామంలో
శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం దగ్గర మకర సంక్రాంతి రోజున ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



# డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ఉదరత పలువురికి ఆర్థిక సహాయం



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గము , కలసపాడు మండలం, కలసపాడు లోని యాదవ కాలనీకి చెందిన లక్క గుర్రమ్మ లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న లికడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని15000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు
అలాగే బద్వేల్ నియోజకవర్గం కలసపాడు లోని కొత్త కొట్టాలు కాలనీకి చెందిన
షేక్ మహమ్మద్ గుండె సమస్య కారణంగా బైపాస్ సర్జరీ చికిత్స పొంది, ప్రస్తుతం వారి నివాసములో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న లికడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పడం జరిగింది.
వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించడమైనది.
ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సదరన్ కమాండ్ సెంటర్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌కు మార్చండి: సీఎం రేవంత్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆర్మీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య సమస్యలు నిరంతర చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమస్యలు పరిష్కరించుకునేందుకు మీ వైపు నుంచి కూడా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆర్మీ ఉన్నతాధికారులను ఆయన కోరారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌అబశ్రీశ్రీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సివిల్ మిలిటరీ లైజన్ కాన్ఫరెన్స్ జరిగింది.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో సహకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంటుందని వారికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగానే వికారాబాద్‌లో,లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ స్టేషన్‌కు తమ ప్రభుత్వం 3 వేల ఎకరాలు కేటాయించిందని ఈ సందర్భంగా ఆర్మీ ఉన్నతాధికారులకు ఆయన గుర్తు చేశారు. అలాగే సదరన్ కమాండ్ సెంటర్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌కు మార్చే అంశాన్ని పరిశీలించాలని వారిని కోరారు.
ఇక తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని వారికి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశంలో పలు రాష్ట్రాల్లో, ఒక్క రాష్ట్రంలో రెండు నుంచి నాలుగు సైనిక్ స్కూళ్లు మంజూరు చేశారని ఆర్మీ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ వివరించారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఒక్క సైనిక్ స్కూల్ కూడా మంజూరు చేయలేదన్నారు.
భారత సైన్యం, తెలంగాణ ప్రభుత్వం మధ్య భూ సమస్యలు, ఇతర పరిపాలనా సమస్యల సత్వర పరిష్కారంపై ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. ఈ కాన్ఫరెన్స్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్, డీజీపీ శివధర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు ఆర్మీ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం తరపున పలు విజ్ఞప్తులను ఆర్మీ ఉన్నతాధికారుల దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.

# మేడారం మహాజాతర ప్రకృతి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోట్లాది మంది భక్తుల కొలువు అడవితల్లి ఒడిలో జరిగే ఆధ్యాత్మిక వేడుక మేడారం జాతర. అయితే, ఈ భక్తి ప్రవాహం వెనుక పర్యావరణ విధ్వంసం పొంచి ఉన్న పరిస్థితుల్లో ప్లాస్టిక్ రహిత జాతర సాధ్యమేనా అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. ఈ తరుణంలో గిరిజన సంస్కృతిని కాపాడుతూనే ప్రకృతిని రక్షించుకునేలా ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందనేది మరువ కూడదు. ములుగు జిల్లా తాడ్వాయి అడవుల్లో జరిగే ఈ జాతరకు సుమారు కోటిన్నర మంది భక్తులు వస్తారని అంచనా. ఈసారి రెండు కోట్ల జన సంద్రం తప్పదనే అంచనాలు కూడా ఉన్నాయి. వన దేవతల జాతరను ఆధునీకరిస్తూ ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో జనసమీకరణ జరిగే అవకాశం గతంకంటే ఎక్కువగా ఉన్నది. ఇలాంటప్పుడు పర్యావరణంపై ఒత్తిడి పడటం సహజం.జాతర ముగిసిన తర్వాత టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు, విస్తరాకులు, గాజు సీసాలు అడవిలోనే మిగిలిపోతున్నాయి. ఇది వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారుతోంది. ఇక మరోవైపు పవిత్రంగా భావించే



జంపన్న వాగులో భక్తులు స్నానాలు ఆచరించే సమయంలో సబ్బులు, షాంపూలు వాడటం..దుస్తులు వదిలివేయడం వల్ల నీరు కలుషితమవుతోంది. ఇలాంటి గత కాలపు అనుభవాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ఇంకోవైపు ప్రభుత్వం ప్రతియేటా కోట్లాది రూపాయలను జాతర ఏర్పాట్ల కోసం ఖర్చు చేస్తోంది. గతంకంటే కూడా ఈసారి బడ్జెట్ పెంచి అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, ప్రణాళికలు కూడా రచించింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఈసారి ప్రత్యేకదృష్టి సారించాల్సిన అవసరమున్నది. వేల సంఖ్యలో పారిశుధ్య కార్మికులను నియమించి, ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా స్వచ్ఛ మేడారం, గా ఉంచాలి. అడవికి హాని కలగకుండా పర్యావరణ హితమైన తాత్కాలిక మరుగు దొడ్లు, వసతి సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.అలాగే మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకండి, పర్యావరణాన్ని రక్షించండి అని ప్రభుత్వం నినాదంగా ముందుకు సాగడం మంచి విషయమే. కానీ, ఈ జాతరలో లక్షలాది మంది భక్తులు హాజరు అవుతారు. వారి వసతికి సంబంధించి తాత్కాలిక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించాలి. కల్తీ మద్యం, మాంసం పట్ల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తత చేయాల్సిన బాధ్యత సర్కార్‌దే. ప్లాస్టిక్ ప్యాకెట్లు, బాటిల్స్ వాడటం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం సంభవిస్తుంది. నదులు, అడవులు కాలుష్యం కావటం, వన్య ప్రాణులకు ప్రమాదం. ఇవి జాతర ప్రభావంతో మరింత తీవ్రమవుతాయి..
ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రయత్నాలు ఎన్ని ఉన్నా, క్షేత్రస్థాయిలో కొన్ని సవాళ్లు ఎదురవక తప్పదు. ఇలాంటి స్థితిలో భక్తుల్లో పర్యావరణం పట్ల స్పృహ పెరగాలి. అమ్మవారికి బంగారం 'బెల్లం' సమర్పించడం పుణ్యంగా భావించేవారు, అడవిని శుభ్రంగా ఉంచడం అంతే ముఖ్యం. జంపన్న వాగు శుద్ధి కోసం అత్యాధునిక ఫిల్ట్రేషన్ పద్ధతులను ప్రవేశపెట్టాలి. జాతర పరిసరాల్లోనే వ్యర్థాలను వేరు చేసి రీసైకిల్ చేసే ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించే అవకాశాలు ఉంటాయి. మేడారం కేవలం ఒక జాతర మాత్రమే కాదు, అది గిరిజన అస్తిత్వానికి ప్రతీక. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు సమన్వయంతో పని చేసినప్పుడే అడవి తల్లి ఒడి చల్లగా ఉంటుంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వద్దేపల్లి హనుమంతు తెలిపారు.

# డ్రగ్స్ వద్దురా -జీవితం ముద్దురా:- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



కొత్తపల్లి:- మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో భోగి పండుగ సందర్భంగా డ్రగ్స్ వద్దురా జీవితం వద్దురా అని గ్రామంలోని యువత విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి కలిసి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మారిన యువత విద్యార్థుల జీవితాలు మారడం లేదని వారు అన్నారు సరైన విద్య ఉపాధి విద్యార్థులకు లేక ఎన్నో ఆలోచనలతో మత్తుపదార్థులకు అలవాటు అయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు కూడా ఎన్నికల ముందు డ్రగ్స్ ను అంతం చేయడమే మా ప్రధాన కర్తవ్యం అని చెప్పినటువంటి రాజకీయ నాయకులు ప్రస్తుతం డ్రగ్స్ ను ప్రోత్సహిస్తూ యువత విద్యార్థి జీవితంలో నాశనం చేస్తున్నరని వారు అన్నారు. విద్యార్థి యువత జీవితాలలో మేల్కొల్పేందుకు ప్రయత్నం చేస్తున్నటువంటి విద్యార్థి యువజన సంఘాల నాయకులు పైన తిరగబాటు చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది అని వారు అన్నారు. ఎటువంటి పెద్ద శక్తులకైనా భయపడే ప్రసక్తే లేకుండా డ్రగ్స్ కు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అనేక కార్యక్రమాలు ఆందోళనలు చేపడతామని వారు అన్నారు. యువకులు విద్యార్థులు సరైన మార్గంలో నడవాలని వారు సూచించారు. విద్యార్థుల యువత భవిష్యత్తుపై కాస్త కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టి విద్యార్థులు యువత జీవితాలను బాగు చేసేందుకు ప్రయత్నం చేయాలని వారు అన్నారు. విద్యార్థులను యువతను తల్లిదండ్రులను మోసపుచ్చి అధికారంలోకి రావడమే వాళ్ళ దిక్సూచిగా ఏర్పరచుకుంటున్నారని వారు తెలిపారు. కావున విద్యార్థులు యువకులు సరైన మార్గంలో నడిచి ఇలాంటి దుర్మార్గ అధికార శక్తులకు ఎదురుగా పోరాడాలని మరెన్నో విద్యార్థుల యువకుల జీవితాలను బాగు చేయాలని విద్యార్థి యువకులకు సూచించారు. డ్రగ్స్ అంతం ఎస్ఎఫ్ఐ పంతం అనే నినాదంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత విద్యార్థులు సాలయ్య శంకర్ కన్నయ్య చందు లింగస్వామి శివాజీ కృష్ణ చిన్న శంకరయ్య కార్తీక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్లకు న్యాయం చేయండి

**రాయచోటి ,జనవరి 16: (ఉదయం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో రెండు దశాబ్దాల కాలం పాటు సేవలందించి, ప్రస్తుతం వీధిన పడ్డ 934 మంది హెల్త్ అసిస్టెంట్ల (మేల్) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వీరిని వెంటనే విధుల్లోకి తీసుకోండి అని స్పష్టమైన తీర్పు ఇచ్చి నెలలు గడుస్తున్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేకపోవడం శోచనీ యం. ఫైళ్లు కదులుతున్నాయి కానీ, ఉత్తర్వులు మాత్రం వెలువడటం లేదు.ఉమ్మడి రాష్ట్రంలో జీఓ నెం. 1207 ద్వారా నియామకమైన ఈ మేల్ హెల్త్ అసిస్టెంట్లపై 2024లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ప్రతికూల తీర్పును సాకుగా చూపి, ఏపీ ప్రభుత్వం హడావుడిగా వారిని విధుల నుంచి తొలగించింది. అయితే, బాధితులు పట్టువదలకుండా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎస్ఎల్పీ నెం. 30218/2024 కేసును విచారించిన సుప్రీం కోర్టు, 2025 అక్టోబర్ నెల 28 న సంచలన తీర్పు నిచ్చింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను కొట్టివేస్తూ, వీరి నియామకాలు చట్టబద్ధమేనని, తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. చట్టపరంగా అన్ని అడ్డంకులు తొలగిపోయినా, అమలులో ఎందుకు జాప్యం జరుగుతుందన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.విశ్వసనీయ సమాచారం ప్రకారం, హెల్త్ అసిస్టెంట్ల పునర్నియామకానికి సంబంధించిన ఫైల్పై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఆమోద ముద్ర వేశారు. కానీ, అసలు కథ అక్కడే మొదలైంది. సీఎం ఆమోదం తెలిపిన తర్వాత జీఓ జారీ చేయాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ముసాయిదాను సీఎం కార్యాలయానికి పంపారు.అక్కడ కొందరు ఉన్నతాధికారులు డిస్కషన్ పేరుతో ఫైల్ను పక్కన పెట్టడం వెనుక అంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఉద్యోగ సంఘాలు మండిపడు తున్నాయి. గత మూడు నెలలుగా 934 మంది బాధితులు ప్రతిరోజూ సచివాలయానికి వస్తూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఫైల్ అయిపోయింది.. రేపో మాపో జీఓ వస్తుంది అని చెబుతున్నారే తప్ప, ఆచరణలో కనిపించడం లేదు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా, అనవసరమైన కొర్రీలు వేస్తూ కాలయాపన చేయడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.
934 హెల్త్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆర్థికంగా కనుచూపు మేరలో లేని చీకట్లోకి నెట్టబడ్డాయి. సుమారు 20 ఏళ్లకు పైగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసి, వయసు మళ్ళిన తరుణంలో రోడ్డున పడటాన్ని వారు తట్టుకోలేకపోతున్నారు. ఉద్యోగం లేక, పూట గడవక ఇప్పటికే కొందరు హెల్త్ అసిస్టెంట్లు మానసిక వేదనతో, అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారు.గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఆరోగ్యసేవలు అందించడంలో హెల్త్ అసిస్టెంట్ల పాత్ర కీలకం. వీరు లేకపోవడంతో పల్లెల్లో వైద్య సేవలు కుంటుపడుతున్నాయి. ఒక వైపు రాష్ట్రంలో వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా, అనుభవం ఉన్న సిబ్బందిని ఇలా రోడ్డున పడేయడం వైరుధ్యంగా ఉంది.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఈ సంక్షోభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా జోక్యం చేసుకోవడమే ఏకైక మార్గమని బాధితులు భావిస్తున్నారు. తన వద్దకు వచ్చిన ఫైల్ ఎందుకు ఆగిందో, ఎవరు అడ్డుకుంటున్నారో విచారించి, తక్షణమే జీఓ విడుదలయ్యేలా చూడాలని వారు వేడుకుంటున్నారు.

## ఏపీ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు.

**ఉదయం న్యూస్ ఆత్మకూరు**

పాములపాడు:-మండల కేంద్రమైన పాములపాడులో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్-2026 లను జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, మండల నాయకులు సి.ధర్మయ్య, జె.మద్దిలేటి, శ్రీశైలం రజక సత్రం కమిటీ మెంబర్ కడుమూరి.గోపాల్, రమేష్, లింగస్వామి, మధు, పుల్లయ్య, నాగన్న, తిక్కస్వామి, మహేష్, కళ్యాణ్, చిన్న లింగస్వామి, నారాయణ, చిన్న రామకృష్ణ, తదితరులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 అందరికీ మంచి జరగాలని, అందరూ అభివృద్ధి పథంలో సుఖ సంతోషాలతో జీవించాలని, అందులో నేనుండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ అందరికీ పేరుపేరునా నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ం

# బండలాగుడు పోటీలు ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



మన ఊరు -- మన సంక్రాంతి సంబరాల కార్యక్రమములో భాగంగా కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలం కలసపాడు గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం దగ్గర మకర సంక్రాంతి రోజున ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



# క్రీడలతో మానసిక ఉల్లాసం.... వైసిపి నాయకులు సవరం నాగ ముని.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వైసీపీ నాయకులు సవరం నాగముని అన్నారు.హరినగరం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పాల్గొన్న యువకులకు వైఎస్ఆర్సిపి నాయకులు సవరం నాగ ముని టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం తో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, స్నేహం కలుగుతాయి అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎం జి ఎన్ ఆర్ ఈజిఏ) బలహీనమైతే గ్రామీణ పేదల భవిష్యత్తు ప్రశ్నార్థకం.

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం.. ఇది గ్రామీణ పేద ప్రజలపై దాడే.**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖాసీం వలి గారి ఆవేదన.గ్రామీణ పేద ప్రజల జీవనాధారాలను దెబ్బతీసేలా నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు అమలవుతున్నాయని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఖాసీం వలి ఆరోపించారు. శుక్రవారం ఆయన స్థానిక సమావేశంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు శాపంగా మారాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల జీవితానికి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, పని చేయాలనుకునే ప్రతి గ్రామీణ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు తీసుకువచ్చిన హక్కు ఆధారిత చట్టమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 2006లో ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వేతనాల ఖర్చును కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించగా, మౌలిక సదుపాయాలు/మెటీరియల్ ఖర్చులకు కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం నిధులు అందించి ఈ పథకం విజయవంతంగా కొనసాగిందన్నారు.కానీ నేడు బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధానంగా మార్చి, రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని ఖాసీం వలి ఆరోపించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం బలంగా అమలైతే గ్రామాల్లో పనులు ఉంటాయని, వలసలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందని తెలిపారు. అయితే నేటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఈ పథకం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. నిధుల కొరత పేరుతో పనులు నిలిపివేయడం, పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం చేయడం ద్వారా పేద వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.గ్రామసభల ద్వారా నిర్ణయించాల్సిన పనులపై కేంద్రం నియంత్రణ పెంచడం గ్రామీణ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల వ్యవసాయ కూలీలు, మహిళలు, దళితులు, బడుగు వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చెప్పారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చి, రానున్న కాలంలో పేద గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఖాసిం వలి డిమాండ్ చేశారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ.

**హొళగుంద, ఉదయం న్యూస్**

:మండల వ్యాప్తంగా సంక్రాంతి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ప్రధానంగా ప్రతి ఇంటా రంగవల్లులు,వాటి మధ్య కళకళలాడే గొబ్బెమ్మల లోగిళ్లు మరియు ఘుమాఘుమలాడే పిండి వంటలతో సంక్రాంతి పండుగను పిల్లపాపలతో ఘనంగా నిర్వహించుకున్నారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అధిక వడ్డీ ఆశతో డబ్బులేస్తున్నారా?




బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయని మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అయితే, ఎఫ్‌డీల్లోనూ కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అసలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి, ఎందుకు బ్యాంకులో డబ్బులు దాచుకోకూడదు అనేందుకు 5 రకాల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అధిక వడ్డీ ఆశతో బ్యాంకులో డబ్బులేస్తున్నారా? కష్టపడి సంపాదించిన డబ్బులను ఎలాంటి రిస్క్ లేకుండా అధిక వడ్డీ అందించే పెట్టుబడి మార్గంలో పెట్టి రాబడి అందుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అలాంటి వారు ముందుగా ఆలోచించేంది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలే. ఇటీవలి కాలంలో బ్యాంకులు సైతం గరిష్ఠ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కొన్ని స్పెషల్ స్కీమ్స్ ద్వారా అదనపు వడ్డీని అందిస్తున్నామని చెబుతున్నాయి. దీంతో ఆయా పథకాల్లో తమ డబ్బులను డిపాజిట్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో 7 శాతానికిపైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. మంచి రాబడి కోరుకునే వారు ఇప్పుడు డిపాజిట్ చేయడానికి మంచి సమయంగా చెప్పవచ్చు. కొన్ని చిన్న బ్యాంకుల్లో ఏకంగా 9 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. అయితే, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వాటిలో ఉండే ప్రతికూలతలు సైతం తెలుసుకోవాలి. చాలా మందికి పోస్ట్ ట్యాక్స్ రిటర్న్స్ అనేవి 5 శాతం వడ్డీతో అందుతాయి. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్ పై వచ్చే వడ్డీ పైనా ట్యాక్స్ పడుతుంది. రాబడి తగ్గిపోతుంది పన్నుల కారణంగా మీ చేతికి అందే సంపద మొత్తం చాలా తగ్గిపోతుందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ ప్రకారం చూసుకుంటే దీర్ఘకాలంలో మీ రాబడిలో భారీగా కోత పడుతుంది.

ఉదాహరణకు పైన పేర్కొన్నట్లు 5 శాతం రిటర్న్స్ అనేవి యావరేజ్ కన్స్యూమర్ ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చినట్లయితే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇది దీర్ఘకాలంలో మీ సంపదను మరింత తగ్గిస్తుంది. ట్యాక్స్ సేవింగ్స్‌కు సరైనది కాదు ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా మంది 5 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతుంటారు. సెక్షన్ 80 సీ ద్వారా ట్యాక్స్ డిడక్షన్ లిమిట్ రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే రాబడి ట్యాక్స్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఎఫ్‌డీ చేయడం అంత ప్రభావవంతమైన ఎంపిక కాదని చెప్పవచ్చు. ముఖ్యంగా శాలరీ అందుకునే వారు, ఇతర వేతన జీవులు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కాకుండా పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి ఇతర ట్యాక్స్ ఫ్రీ రిటర్న్స్ ఇచ్చే పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. రూ.5 లక్షల వరకే బీమా కవరేజీ మీరు బ్యాంకులో ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా మీకు రూ.5 లక్షల వరకే ఇన్సూరెన్స్ భద్రత ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని డీఐసీజీసీ ఇన్సూరెన్స్ అనేది రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే, పోస్టాఫీసు స్కీమ్ పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, కేవీపీ వంటివి గ్యారంటీ రిటర్న్స్ ఇస్తాయి. వాటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేసి మంచి రాబడి కోరుకునే వారికి ఎఫ్‌డీ సరైన మార్గం కాదనే చెప్పాలి. బ్యాంక్ ఎఫ్‌డీతో పోలిస్తే పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి ట్యాక్స్ ఫ్రీ రిటర్న్స్ అందిస్తాయి. అలాగే పలు మ్యూచువల్ ఫండ్స్ సైతం దీర్ఘకాలంలో ఎక్కువ రాబడిని ఇస్తాయి. అయితే, మూచ్యువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారు నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేయాల్సిందేనా?



మీరు ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలకుపైగా అయిందా? అప్పటి నుంచి దాంట్లో ఏం అప్‌డేట్ చేయలేదా? మరి 10 సంవత్సరాల వరకు అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు చేయాలని పలు కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇలాంటి వారు కచ్చితంగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాల్సిందేనా? దీనిపై యూఐడీఏఐ ఏం చెబుతోంది చూద్దాం.

ఆధార్ కార్డు.. భారత పౌరులందరికీ ఇది తప్పనిసరి. ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంటు అన్న సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో అన్ని వివరాలు సరిగా ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, అడ్రస్ ఇలా అన్నీ సరిగా ఉన్నప్పుడే ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా ఆధార్‌తో ముడిపడి ఉంటున్నాయి. ఆ ఆధార్‌లో అడ్రస్ సరిగా లేనప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటివి కూడా పొందలేరు. అయితే మరి ఆధార్ కార్డులో ఏదైనా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకు ఉచితం అన్న సంగతి తెలిసిందే. ఏమైనా మార్పులుంటే ఈ లోపే చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని భారత పౌరులకు సూచిస్తోంది. ఇంకా పదేళ్ల కిందట ఆధార్ కార్డు పొందిన వారు, అప్పటి నుంచి ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయకుంటే చేసుకోవాలని సూచన చేస్తోంది. అయితే ఇది తప్పనిసరి మాత్రం ఏం కాదని స్పష్టం చేసింది. కానీ.. అప్‌డేట్ చేసుకుంటే మంచిదని ప్రోత్సహిస్తూ వస్తోంది.

ఆధార్ కార్డు తీసుకొని చాలా ఏళ్లయిందను కుందాం. మీరు ఈ మధ్యలో ఊరు మారినా, ప్రాంతం మారినా, సిటీకి వెళ్లినా.. అడ్రస్ మారుతుంది. అప్పుడు ఆధార్ కార్డులో కూడా అడ్రస్ మార్చుకోవడం ఉత్తమం. అడ్రస్ సరిగా లేకుంటే పాన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ సహా బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివి కూడా పొందలేరు.

ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుకు సంబంధించి ఇంకా ఆధార్ కార్డుకు సంబంధించి ఏదైనా అనుమానం/సందేహాలు ఉంటే 1947 నంబర్‌కు కాల్ చేయొచ్చు. ఇది టోల్ ఫ్రీ నంబర్. దాదాపు అన్ని భాషల్లో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ఆధార్ కార్డులో అడ్రస్ అప్‌డేట్ చేసుకునేందుకు గుర్తింపు, అడ్రస్ కోసం.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా ఏదైనా ఐడెంటిటీ కార్డు ఉంటే సరిపోతుంది. కేవలం ఐడెంటిటీ కోసమైతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, 10 మెమో ఉండాలి. కేవలం అడ్రస్ అప్‌డేట్ కోసం ఎలక్ట్రిసిటీ/వాటర్/గ్యాస్ బిల్ (గత 3 నెలలవి), బ్యాంక్/పోస్టాఫీస్ పాస్‌బుక్, రెంట్/లీజ్/లైసెన్స్ అగ్రిమెంట్ ఏదైనా సరిపోతుంది. అయితే ఆన్‌లైన్ నుంచి అడ్రస్, డాక్యుమెంట్లు మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఇతర సేవల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ అప్‌డేషన్ కోసం ఏ డాక్యుమెంట్లు కూడా అవసరం లేదు.

# బంపర్ బొనాంజా.. డిపాజిట్ వడ్డీ రేట్లు భారీగా పెంచిన దిగ్గజ బ్యాంక్..

ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు అదిరిపోయే శుభవార్త ప్రకటించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాళ్టి నుంచే (డిసెంబర్ 11) అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఈ బ్యాంకు శు భవార్త చెప్పడం విశేషం.

దిగ్గజ బ్యాంకు.. కోటక్ మహీంద్రా బ్యాంకు కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచేసింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై ఇది వర్తిస్తుంది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. 2023, డిసెంబర్ 11 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. కోటక్ మహీంద్రా బ్యాంకు ఇప్పుడు జనరల్ సిటిజెన్లకు 2.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం,




సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.మరోవైపు సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ వస్తోంది. బ్యాంక్ తాజాగా 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచేసింది. దీంతో ఇది గతంలో 6.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి చేరింది. ఇక నాలుగేళ్ల టెన్యూర్ నుంచి ఐదేళ్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఇది గతంలో 6.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పెరిగింది. ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది చూద్దాం. 7-14 రోజుల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 2.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం వడ్డీ వస్తుంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.

రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేట్లు..

కోటక్ మహీంద్రా బ్యాంక్ రికరింగ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు అయితే 6.50 శాతం నుంచి 7.70 శాతం వరకు ఇస్తోంది. ఇక ఇది 6 నెలల నుంచి 10 ఏళ్ల టెన్యూర్‌పై వర్తిస్తుంది. 15, 18, 21 వరుసగా సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.70 శాతం వడ్డీ వస్తుంది.

# గుట్టలకొద్దీ నోట్ల కట్టలతో చిక్కిన ఎంపీ..





కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ్య సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహు ఫ్యామిలీ నిర్వహించే ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీలో ఐటీ అధికారులు గతవారం మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ కార్యాలయం ఆఫీసుల్లో కోట్లాది రూపాయల నగదు బయటపడింది. బీరుల్లోని బ్యాగుల్లో ఉన్న డబ్బును లెక్కించడానికి రోజుకు 50 మంది అధికారులు శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకూ లెక్కించిన నగదును రూ.350 కోట్లుగా ఐటీ అధికారులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు కుటుంబం నిర్వహిస్తున్న డిస్టిలరీ కంపెనీలో ఆదాయపు పన్ను అధికారులు గత గురువారం నిర్వహించిన సోదాల్లో నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా బయటపడిన విషయం తెలిసిందే. గడచిన ఐదురోజులుగా 50 మంది బ్యాంకు అధికారులు 40 నగదు లెక్కింపు యంత్రాలతో ఆ నోట్ల కట్టలను లెక్కించారు. ఇప్పటివరకు రూ.353 కోట్ల లెక్క తేలిందని మీడియా కథనాలు వెల్లడించారు. అయితే, దేశంలో ఐటీ సోదాల్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కాగా, గతంలో నల్లధనంపై ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది ఆగస్టు 12న ధీరజ్ అవినీతికి వ్యతిరేకంగా ట్వీట్ చేస్తూ.. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత కూడా దేశంలో నల్లధనం, అవినీతిని చూస్తుంటే నా హృదయం ద్రవించుకుపోతోంది.. అంత పెద్ద మొత్తంలో నల్లధనం ఒకరి దగ్గర ఎలా పోగుపడుతుందో నాకర్థం కావడం లేదు. ఈ దేశంలో అవినీతిని పారదోలేది కాంగ్రెస్ మాత్రమే' అని పేర్కొన్నారు. ఆ పోస్ట్‌ను ప్రస్తుతం బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ రీట్వీట్ చేశారు. 'ధీరజ్ ప్రసాద్ సాహుకు మంచి హాస్య చతురత ఉంది' అని ఎద్దేవా చేశారు. ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీ ఝార?ండ్, బెంగాల్‌లోనూ వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఐటీ దాడుల్లో వందల కోట్ల నగదు బయటపడటంతో కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో పార్లమెంట్ వెలుపల బీజేపీ ఎంపీలు నిరసన చేపట్టారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వివరణ ఇవ్వాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, అవినీతి ఒకే నాణానికి ఉన్న బొమ్మ, బొరుసు లాంటివి. ధీరజ్ సాహు కంపెనీల్లో దొరికిన ఈ నల్లధనం ఎవరిది..? దీనిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వాలి' అని నిలదీశారు. భారీ మొత్తంలో నగదు బయటపడటంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఇండియా కూటమిపై అమిత్ షా విమర్శలు గుప్పించా రు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక ఎంపీ ఇంటి నుంచి ఈ స్థాయిలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటిసారని వ్యాఖ్యానించారు. అవినీతి అనేది కాంగ్రెస్ స్వభావం కాబట్టి ఆ పార్టీ నిశ్శబ్దంగా ఉందంటే సరేగానీ.. జేడీయూ, ఆర్జేడీ, డీఎంకే, ఎస్పీ ఎందుకు మౌనం వహిస్తున్నాయని ఆయన నిలదీశారు. కాగా, బయటపడిన నోట్ల కట్టల లెక్కింపు దాదాపుగా పూర్తికావొ చ్చిందని ఐటీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది.వ్యాపారాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, నగదు, దాని మూలాన్ని ఎంపీ వివరించాలని కోరింది.

# ఎప్పటివరకు అంటే?

జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ కీలక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు.. ఆ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించి.. ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది.

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడంతో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశాలపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తీర్పు సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడం.. ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడంపైనా కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించి కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన కేసులో తీర్పును చదివిన సీజేఐ డీవై చంద్రచూడ్.. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పునరుద్దరణకు చర్యలు తీసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని పేర్కొన్నారు. అయితే జమ్మూ కాశ్మీర్ ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సుప్రీంకోర్టు తీర్పు, ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సులువు అయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏ లను రద్దు చేస్తున్నట్లు 2019 ఆగస్టు 5 వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలోనే త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదాను కల్పిస్తామని వెల్లడించారు. అక్కడ ఎన్నికల నిర్వహించిన తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అయితే ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన ఆ రాష్ట్రంలోని పలు పార్టీలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలోనే తాజాగా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది.

# అసలు ఆర్టికల్ 370 ఏంటి.. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు.. ఎందుకు రద్దు చేశారు?

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశంపై తాజాగా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అది రాజ్యాంగ బద్ధమే అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఏంటి. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దాన్ని ఎందుకు తొలగించారు. ఆర్టికల్ 370 అమలులో ఉన్నపుడు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. ఆర్టికల్ 370 రద్దు చేయకముందు దేశంలోని మిగితా రాష్ట్రాల కంటే జమ్మూ కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉండేవి. అయితే భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండాలనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారణ జరిపిన కోర్టు.. తాజాగా ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది.

2019 ఆగస్టు 5న, భారత హోం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా రెండు ప్రాంతాలుగా విభజించారు. అయితే, జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, 35ఏ లను రద్దు చేసిన తర్వాత ప్రజలు, రాజకీయ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఈ రద్దును సమర్థించేవాళ్లు ఉన్నారూ.. వ్యతిరేకించే వాళ్లూ కూడా ఉన్నారు. ఇదే విషయం గురించి పలు రాజకీయ పార్టీలు, పలువురు ప్రజలు ఆర్టికల్ 370 రద్దును ఎత్తిచూపుతూ.. అనేక అంశాలు, ప్రశ్నలను లేవనెత్తుతూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఎమిటి? దానిని ఎందుకు తీసుకువచ్చారు? జమ్మూకాశ్మీర్, ఆర్టికల్ 370కి ఉన్న సంబంధమేంటి? రద్దు తర్వాత ఇంకా రచ్చ ఎందుకు కొనసాగుతోంది? అనే ఈ తరహా ప్రశ్నలు మీకు వచ్చే వుంటాయి.

ఆర్టికల్ 370 ని ఎప్పుడు ప్రవేశపెట్టారు

బ్రిటీష్ పాలన నుంచి 1947 లో భారత్ విముక్తి పొందిన తర్వాత దేశంలో చాలా చిన్న చిన్న రాజ్యాలు ఉండేవి. ఈ క్రమంలోనే వాటన్నింటినీ భారత యూనియన్‌లో కలిపేందుకు అప్పటి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే జమ్మూ కాశ్మీర్‌ను కూడా భారత్ యూనియన్‌లో కలపడానికి ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్‌ను పాలిస్తున్న రాజులు మహారాజా హరి సింగ్.. కొన్ని షరతులు విధించారు. ఇందులో భాగంగానే 3 అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్‌పై సంతకం చేశారు. అందులో మొదటిది విదేశీ వ్యవహారాలు రెండోది రక్షణ.. మూడోది కమ్యూనికేషన్స్. ఈ క్రమంలోనే 1948 మార్చిలో జమ్మూ కాశ్మీర్‌లో మహారాజా హరి సింగ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమిం చారు. ఆ సమయంల షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత జూలై 1949 లో షేక్ అబ్దుల్లా తోపాటు మరో ముగ్గురు భారత రాజ్యాంగ సభలో చేరి జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే విధంగా పలు అంశాలతో షేక్ అబ్దుల్లా రూపొందించిన ఆర్టికల్ 370 ని ఆమోదించారు. ఆర్టికల్ 370 ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఫైనాన్స్ అండ్ కమ్యూనికేషన్ల విషయంలో మినహా జమ్మూ కాశ్మీర్‌లో దేశంలో అమలయ్యే చట్టాలను వర్తింపజేయడానికి పార్లమెంటుకు తప్పనిసరిగా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఆమోదం అవసరం అవుతుంది. అంటే భారత పార్లమెంటు ఆమోదించిన ఏ చట్టమైనా జమ్మూ కాశ్మీర్‌లో అమలు చేయాలన్నా స్థానిక ప్రభుత్వం నుంచి ఆమోదం అవసరం ఉంటుంది. వీటితోపాటు జమ్మూ కాశ్మీర్ ప్రజలకు కొన్ని రక్షణలు కల్పించారు. భారత రాజ్యాంగంతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు మరో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ పౌరుల పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం మిగిలిన భారత పౌరులతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. ఈ ఆర్టికల్ 370 ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినవారు జమ్మూ కాశ్మీర్‌లో ఆస్తిని కొనుగోలు చేయలేరు. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం కూడా కేంద్రానికి ఉండదు.

ఆర్టికల్ 370తో వివాదాలు ఎందుకు?

భారత్ పాక్ విడిపోయిన తర్వాత కూడా జమ్మూ కాశ్మీర్‌ను సొంతం చేసుకోవాలని పాకిస్థాన్ అనేక ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ఆర్టికల్ 370 అంగీకారం తర్వాత కొన్ని షరతులతో జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. ఆ తర్వాత నుంచి భారత్-పాక్‌ల మధ్య ఘర్షణ మరింత పెరిగింది. అయితే భారత్‌లో జమ్మూ కాశ్మీర్ అంతర్భాగం అయినా.. భారత చట్టాలు అక్కడ అమలు కాకపోవడంతో చాలా మంది దీన్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. దేశంలో ఉండే ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులు, అధికారాలు ఉండాలనే వాదనలు తీవ్రంగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 సహా ఇతర చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 అడ్డుగా ఉందని మరికొందరు వాదిస్తున్నారు.

ఆర్టికల్ 370 రద్దు.. దాని తర్వాతి పరిణామాలు ఏమిటి?

2018 సార్వత్రిక ఎన్నికలకు ముందు తాము మళ్లీ అధికారంలోకి వస్తే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ 2019 ఆగస్టు 5 వ తేదీన ఆర్టికల్ 370 ని రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, పార్టీల నుంచి మాత్రమే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలు, రాజకీయ నాయకులు, మేధావుల నుంచి తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది స్వాగతించగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఎంతో మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ అన్ని పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టులో మొత్తం 23 పిటిషన్లు దాఖలు కాగా.. వాటన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపి తాజాగా తీర్పును వెలువరించింది.

# వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

**వ్యక్తులు, కుటుంబాలపై తప్పుడు వార్తలు సరికాదు**

**మహిళా ఐఎఎస్ కేసుపై డిజిపి శివధర్ రెడ్డి స్పందన**



హైదరాబాద్: చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. 'సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు. వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననంపై డీజీపీ శివధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలోనే తమ విధానాన్ని వెల్లడించినట్లు గుర్తు చేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో.. సోషల్ మీడియా వినియోగంపై మార్గనిర్దేశర చేస్తూ, చట్ట పరిమితులను దాటి వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశానని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో ఎవరైనా వ్యక్తిత్వ హననం చేయడం, ఇతరుల శీలానికి భంగం కలిగించడం, క్యారెక్టర్ అసాసినేషన్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తమ విధానంగా తెలియజేశానన్నారు. అలాగే ఇతర వ్యక్తుల గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం, అసత్య ఆరోపణలు చేయడం, ఫేక్ న్యూస్‌ను సర్క్యులేట్ చేసి వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకోవడం అనుమతించబోమని మరోమారు స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, నిర్మాణాత్మక విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని డిజిపి అన్నారు .అయితే ఆ పరిమితులను దాటి, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అబద్దాలు ప్రచారం చేస్తే మాత్రం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## వలపు వల... వందమందికి పైగా విలవిల

కరీంనగర్ : సామాజిక మాధ్యమంలో పురుషులను పరిచయం చేసుకొని వారితో గడిపిన వీడియోలను అడ్డుపెట్టుకొని డబ్బులు దండుకుంటున్న దంపతులను పోలీసులు బుధవారం అరెస్టు చేసిన ఘటన కరీంనగర్‌లో చోటు చేసుకుంది. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం వెంకటరావుపేటకు చెందిన ఓ వ్యక్తి మార్బుల్ వ్యాపారం నిమిత్తం కరీంనగర్‌కు వచ్చి స్థిరపడ్డాడు. మంచిర్యాలకు చెందిన 29 ఏళ్ల ఓ మహిళను వివాహం చేసుకోగా వారికి ఇద్దరు పిల్లలున్నారు. మార్బుల్ వ్యాపారంలో నష్టంరాగా ఇంటీరియర్ డెకరేషన్ చేయడం ప్రారంభించాడు. ఈ వ్యాపారం పేరుతో బ్యాంకులో రుణం తీసుకుని కరీంనగర్ ఆరెపల్లిలోని ఓ అపార్ట్‌మెంట్లో ఫ్లాట్ కొనుగోలు చేశాడు. ఈ వ్యాపారం లోనూ నష్టం రావడంతో లోన్ ఈఎంఐ కట్టడం ఇబ్బందిగా మారింది.దీంతో చేసేదేం లేక మూడేళ్ల కిందట సామాజిక మాధ్యమం ద్వారా యువకులు, వ్యాపారులను ఆకర్షించేలా ప్రకటనలు చేస్తూ పోస్టులు పెట్టడం ప్రారంభించాడు. ఇది గుర్తించి కొందరు వ్యాపారులు, యువకులు సామాజిక మాధ్యమంలో పోస్టు చేసిన నెంబరుకు ఫోన్ చేసి అతడి భార్య ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌కు వెళ్లి గడిపేవారు. ఆ సమయంలో ఆమె భర్త రహస్యంగా

వీడియోలు తీసేవాడు. తర్వాత బాధితులకు ఫోన్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తూ బెదిరించి అందిన కాడికి డబ్బులను దండుకునేవారు. మూడేళ్లుగా సుమారు 100 మందికిపైగా వ్యాపారులు, యువకులను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజారు.

### ఫిర్యాదుతో దొరికారిలా..

ఏడాది కిందట కరీంనగర్‌కు చెందిన ఓ వ్యాపారి సామాజిక మాధ్యమం ద్వారా సదరు మహిళను పరిచయం చేసుకొని ఆమెతో గడిపాడు. అతడి వీడియోను సైతం రహస్యంగా చిత్రీకరించగా సదరు వ్యాపారి ఆమెకు రూ.13 లక్షలు ఇచ్చాడు. మళ్లీ రూ.5 లక్షలు అవసరం ఉందంటూ బెదిరింపులకు పాల్పడగా స్పందించలేదు. చివరికి ఆ వీడియోలు కుటుంబ సభ్యులకు పంపిస్తామని, సామాజిక మాధ్యమంలో పోస్టు చేస్తామని, చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో భయపడిన వ్యాపారి మరో రూ.లక్ష ఇవ్వగా.. మిగిలిన రూ.4 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించారు. చివరికి కుటుంబ సభ్యుల సహకారంతో బాధితుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆ దంపతులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించినట్లు సీఐ తెలిపారు.

# కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు వినియోగించుకుందాం

**తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు**

**హైదరాబాద్‌కు వాటర్‌గ్రిడ్.. మల్లన్నసాగర్‌లో నీటి నిల్వపై దృష్టి**

**బృహత్తర ప్రణాళిక దిశగా అడుగులు**

**నీటిపారుదల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**



హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు మొదట రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. తదుపరి మరో టీఎంసీ కూడా తరలించేలా పనులు చేపట్టింది. మూడో టీఎంసీకి దాదాపు రూ.34 వేల కోట్ల అంచనాలతో నిర్మాణాలు చేపట్టగా.. సుమారు రూ.18,000 కోట్ల పనులు పూర్తయ్యాయి. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులను.. ప్రస్తుతం తిరిగి వినియోగంలోకి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు ఎత్తిపోయడానికి ప్రభుత్వం డీపీఆర్ రూపకల్పనకు ఉత్తర్వులు జారీచేసింది. అయితే సుందిళ్లకు వచ్చే ఈ జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు వేగంగా తరలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో గతంలో చేపట్టిన మూడో టీఎంసీ పనులను వినియోగంలోకి తేవాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే చేసిన ఖర్చు ఎంత? పూర్తిస్థాయిలో పనులు అందుబాటులోకి రావాలంటే ఇంకా ఎంత ఖర్చు పెట్టాలి? అనే దానిపై పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా నీటి పారుదల శాఖను ఆదేశించినట్లు తెలిసింది.

**రాజధాని అవసరాలు తీర్చేలా..**

హైదరాబాద్ నగరం విస్తరిస్తుండగా.. పారిశ్రామిక, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు నీటిని తరలించేందుకు పనులు చేపడుతున్నారు. దీంతోపాటు హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మల్లన్నసాగర్‌లో పెద్దఎత్తున నీటి నిల్వకు అవకాశం ఉండడంతో దాన్ని ఎందుకు వినియోగించుకోవద్దనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు.. అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని సరఫరా చేసి.. భవిష్యత్తు అవసరాలకు నీటి నిల్వలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని భావిస్తోంది. హైదరాబాద్ నగరానికి పవర్ గ్రిడ్ మాదిరి.. వాటర్ గ్రిడ్ ఒకటి ఉంటే బాగుంటుందని సీఎం సూచించినట్లు తెలిసింది. మూడో టీఎంసీ పనులు.. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో నీటినిల్వకు ఉన్న అవకాశాలు.. హైదరాబాద్‌కు ఆ నీటి తరలింపు.. వీటన్నింటిపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి.. నీటిపారుదలశాఖను ఆదేశించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా వాటర్ గ్రిడ్‌కు సంబంధించి ప్రతిపాదనలతో రావాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. పునరుద్ధరణ సరిగా చేయకుంటే ప్రభుత్వానికి తలపోటు కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు చక్కగా చేయకుంటే.. ప్రభుత్వానికి తలనొప్పి వచ్చే అవకాశాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. భారాస ప్రభుత్వంలో 2023లో కుంగుబాటు, ఇతర లోపాలతో బయటపడ్డ 3 బ్యారేజీలను జాగ్రత్తగా వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నట్లు సమాచారం.

# ఇరాన్‌ను తక్షణమే వీడండి

**భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక**



**న్యూఢిల్లీ:**ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

# రూ.200 కోట్లు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ‘ ది రాజా సాబ్ ’ బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచి థియేటర్లలో సూపర్ రెస్పాన్స్‌తో సందడి చేస్తున్న ఈ సినిమా, టాక్ మిక్స్‌డ్‌గా ఉన్నప్పటికీ కలెక్షన్ల పరంగా అంచనాలను మించిపోయింది. దర్శకుడు మారుతి తెరకెక్కించిన హారర్--కామెడీ ఫాంటసీ జానర్‌లో ప్రభాస్‌ను ఫుల్ ఎంటర్‌టైనర్ మోడ్‌లో చూడటం అభిమానులకు పండగలా మారింది. ప్రభాస్ సినిమా విడుదలవుతుందంటే అది అభిమానులకు మాత్రమే కాదు, ట్రేడ్ వర్గాలకు, సాధారణ ప్రేక్షకులకు కూడా పండగలాంటిదే. ముఖ్యంగా ‘కల్కి 2898-ఏడీ’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన సినిమా కావడంతో ‘ది రాజా సాబ్’పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దర్శకుడు మారుతి హారర్,కామెడీ జోనర్‌లో ప్రభాస్‌ను ఎలా ప్రెజెంట్ చేస్తాడన్న ఆసక్తి కూడా సినిమాపై హైప్‌ను భారీగా పెంచింది. ముఖ్యంగా ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, కామెడీ టైమింగ్, మాస్ ఎలివేషన్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనాలను తలకిందులు చేస్తూ ఈ చిత్రం ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.112 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రకటించింది. ‘హారర్ ఫాంటసీ జానర్‌లో తొలి రోజే ఇంత భారీ ఓపెనింగ్స్ సాధించడం ఇదే తొలిసారి అని, ఈ కేటగిరీలో ‘ది రాజా సాబ్’ కొత్త రికార్డు సృష్టించిందని వారు వెల్లడించారు. అయితే ఫస్ట్ డే తర్వాత మూవీ కలెక్షన్లు భారీగా పడిపోయిన్లు వార్తలొచ్చినా అవన్నీ నిజం కాదని తాజా లెక్కలు నిరూపిస్తున్నాయి. తాజాగా మేకర్స్ మూడు రోజుల కలెక్షన్లను కూడా అధికారికంగా ప్రకటించారు. మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.183 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ వెల్లడించారు. సంక్రాంతి పండగ వారం మొదలవుతున్న తరుణంలో ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోందని కూడా వారు పేర్కొన్నారు. మూడు రోజుల్లోనే ఈ స్థాయి కలెక్షన్లు నమోదు కావడంతో, నాలుగో రోజు సినిమాకు మరింత ఊపు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# జనరేటర్‌లో పంచదార



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం ‘ భర్త మహాశయులకు విజ్ఞప్తి ’ నేడు థియేటర్లలో అడుగుపెట్టి ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంటోంది. ముఖ్యంగా ఇటీవల సినిమాలతో కొంత డల్‌గా కనిపించిన రవితేజ ఈ సినిమాతో “వింటేజ్ ఫామ్‌లోకి వచ్చేశాడు” అన్న కామెంట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా వినిపిస్తున్నాయి. కామెడీ టైమింగ్, ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ కలిసి రవితేజ ఫ్యాన్స్‌లో పండగ వాతావరణాన్ని సృష్టించాయి. థియేటర్లలో నవ్వులు, విజిల్స్‌తో సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంటుండట ంతో చానాళ్లకు మరో హిట్ పడిందన్న ఆనందంలో అభిమానులు ఉన్నారు. ఈ సినిమాలో ప్రత్యేకంగా చర్చకు వస్తున్న అంశాల్లో ఒకటి జనరేటర్‌కు సంబంధించిన ఓ కామెడీ సన్నివేశం. దర్శకుడు కిషోర్ తిరుమల తన మార్క్ హ్యూమర్‌తో తెరకెక్కించిన ఈ సీన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓ సన్నివేశంలో రవితేజ ప్లాన్‌లో భాగంగా జనరేటర్ దగ్గరకు సునీల్ పంచదార బస్తాతో వస్తాడు. అదే సమయంలో వెన్నెల కిషోర్ “ఇదేంటి?” అని ప్రశ్నిస్తే “ప్రతి బ్యాచ్‌లోనూ ఔట్ ఆఫ్ ది బాక్స్ ఆలోచించే ఒకడు ఉంటాడు. ఈ పంచదారకి హెలికాప్టర్లే ఆగిపోతాయి, జనరేటర్ ఒక లెక్కా?” అంటూ ఆ పంచదారని జనరేటర్ ఫ్యుయెల్ బాక్సులో పోస్తాడు. ఈ సన్నివేశం థియేటర్లలో గట్టిగా నవ్వులు పూయిస్తోంది. ఈ సన్నివేశాన్ని చూసిన ప్రేక్షకులు వెంటనే మంచు కుటుంబంలో గతంలో చోటు చేసుకున్న వివాదాన్ని గుర్తు చేసుకుంటున్నారు. జనరేటర్‌లో పంచదార కలిపిన డీజిల్ పోసి విద్యుత్ సరఫరాను నిలిపివేశారని మంచు విష్ణుపై ఆయన సవతి సోదరుడు మంచు మనోజ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటన వల్ల అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, తన కుటుంబ ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని మనోజ్ అప్పట్లో మీడియాకు లేఖ విడుదల చేయడం పెద్ద సంచలనంగా మారింది. “జనరేటర్‌లో షుగర్ ఎందుకు పోశావు?” అన్న ప్రశ్నకూ “ఇంధనంలో పంచదార కలిపితే మైలేజ్ పెరుగుతుందని వాట్సాప్‌లో చదివాను” అంటూ విష్ణు నవ్వుతూ సమాధానం ఇవ్వడం అప్పట్లో వైరల్ అయ్యింది. అదే సంఘటనను ఇప్పుడు ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ సినిమాలో హాస్యంగా రీ-క్రియేట్ చేయడంతో ప్రేక్షకులు మరింత ఎంజాయ్ చేస్తున్నారు.

# టోక్యోలో అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ‘పుష్ప 2: ది రూల్ణ ప్రపంచవ్యాప్తంగా భారత సినీ పరిశ్రమ స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్లింది. విడుదలైన రోజునుంచే సంచలనంగా మారిన ఈ సినిమా ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ దాదాపు రూ.1871 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. హిందీ వెర్షన్‌లో వచ్చిన అపూర్వ స్పందనతో పాటు, ఐదు భాషల్లోనూ భారీ వసూళ్లు నమోదు కావడంతో ‘పుష్ప 2’ 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ‘బాహుబలి 2’ రికార్డులను అధిగమించి, అన్ని కాలాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాల్లో రెండో స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా అల్లు అర్జున్ గ్లోబల్ స్టార్‌గా తన స్థాయిని మరింత బలపరిచారు. జపాన్‌లో ఈ చిత్రాన్ని గీక్ పిక్చర్స్, షోచికు సంస్థలు సంయుక్తంగా విడుదల చేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి జపాన్ మార్కెట్‌లో ‘పుష్ప’ మ్యాడ్‌నెస్‌ను మరింత స్థాయికి తీసుకెళ్లాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. జపాన్ ప్రేక్షకులు ఇండియన్ బ్లాక్‌బస్టర్లను ఆదరించిన గత అనుభవం దృష్ట్యా, ‘పుష్ప కున్రిన్ణ కూడా అక్కడ ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం చిత్ర బృందంలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమాపై అక్కడ క్రేజ్ పెంచేందుకు అల్లు అర్జున్ స్వయంగా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు.

ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో వందలాది మంది ఫ్యాన్స్ బన్నీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం తన హోటల్ గదిలో నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఎవరీ గంగమ్మ



జరీనా వహాబ్ ఈ పేరు తెలియడం తెలుగు ప్రేక్షకులకు కొంచెం కష్టం. సంక్రాంతి సినిమాలు చూసినవారికి అయితే ఆమెను వెంటనే గుర్తుపడతారు. జరీనా ఎందుకు తెలియదు. మన రాజాసాబ్ నాన్నమ్మ గంగమ్మ కదా అని అనేస్తారు. ఇంకొంతమంది అయితే.. అరే.. ఆవిడ మన శంకర వరప్రసాద్ గారి తల్లి కదా అని చెప్పేస్తారు. అవును ఆమె.. జరీనా వహాబ్. తల్లి, బామ్మ పాత్రలకు టాలీవుడ్ ఫస్ట్ ఛాయిస్ గా ఆమె నిలిచింది. చూడగానే తల్లి, బామ్మ భావన వచ్చేలా అనిపించే లుక్, ఆ హుందాతనం జరీనాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ రెండు సినిమాల్లో ఆమె పాత్ర చాలా కీలకం. బామ్మగా నవ్వించినా.. తల్లిగా ఏడిపించినా కూడా ఆమె పాత్రలకు మంచి మార్కులు పడ్డాయి. అసలు ఎవరీ జరీనా వహాబ్ అంటే.. అచ్చ తెలుగు నటి. ఆమె స్వస్థలం వైజాగ్. పూణేలో నటన నేర్చుకున్న జరీనా.. సినిమాల మీద ఆసక్తితో బాలీవుడ్ లో అడుగుపెట్టింది. మొదట చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ని ప్రారంభించింది. ఆ సమయంలోనే స్టార్ హీరో రాజ్ కపూర్.. ఈమె సినిమాలకు పనికిరాదని అవమానించడంతో పట్టుబట్టి తన నటనకు మెరుగులు దిద్ది హీరోయిన్ గా మారింది. 1976లో విడుదలైన చిత్ చోర్ జరీనా లైఫ్ ని మార్చేసింది. ఈ సినిమా హిట్ తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు జరీనా. హిందీ సినిమాలలోనే కాక మళయాల, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో కూడా నటించింది. తెలుగులో కృష్ణ సరసన గాజుల కిష్టయ్య సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత అమర ప్రేమ, హేమా హేమీలు లాంటి సినిమాలు చేసింది. ఎందుకో జరీనా తెలుగు మీద దృష్టి పెట్టలేదు.. హిందీ, మలయాళ సినిమాలకు అంకితమయ్యి అటే ఉండిపోయింది. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ఆదిత్య పంచోలీని వివాహమాడి కొన్నేళ్లు సినిమాలకు దూరమైంది. ఇక రక్తచరిత్ర సినిమాతో జరీనాను మరోసారి తెలుగుకు పరిచయం చేశాడు రామ్ గోపాల్ వర్మ. అలా తెలుగులో అడపాదడపా కనిపించిన జరీనాను చాల కాలం తరువాత శ్రీకాంత్ ఓదెల .. దసరా కోసం రంగంలోకి దింపాడు. అప్పటినుంచి ఆమె తెలుగువారికి సుపరిచితంగా మారింది. తల్లి, బామ్మ పాత్రలకు టాలీవుడ్ డైరెక్టర్స్ కి ఫస్ట్ ఛాయిస్ గా మారింది. ద రాజాసాబ్ లో ప్రభాస్ నాన్నమ్మ పాత్రలో జరీనా ఒదిగిపోయింది. మహారాణి గంగాదేవిగా ఆమె నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు.



# చారులతగా

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా నటించిన చిత్రం ‘అనగనగా ఒక రాజు’. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలో అడుగు పెట్టనుంది. సినిమా రిలీజ్‌కి సిద్ధమైన నేపథ్యంలో కథనాయిక మీనాక్షి చౌదరి మీడియాతో ముచ్చటించారు.

‘గుంటూరు కారం, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒక రాజు’ ఇలా వరుసగా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావడం చాలా చాలా సంతోషంగా ఉంది. గతేడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’తో మరిచిపోలేని సంక్రాంతి విజయాన్ని అందుకున్నాను. ఇప్పుడు ఈసినిమాతో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకుంటాననే నమ్మకం ఉంది. ల

ఇందులో నా పాత్ర పేరు చారులత. సంపన్న కుటుంబంలో పుట్టిన తండ్రి గారాల పట్టి లాంటి పాత్ర. ఇంట్లో యువరాణిలా పెరుగుతుంది. చాలా మంచి అమ్మాయి. అమాయకంగా, సున్నితమైన మనసు కలిగి ఉంటుంది. క్యూట్‌గా బిహేవ్ చేస్తుంది. నన్ను పూర్తి కామెడీ పాత్రలో చూడబోతున్నారు. ఇలా పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడం ఇదే తొలిసారి. ఈ సినిమా వల్ల నటిగా నేను మరింత ఓపెన్ అయ్యాను. ఇందులో అద్భుతమైన కామెడీ టైమింగ్ చూస్తారు. ఇది చాలా భిన్నమైన పాత్ర. నిజ జీవితంలో కాలేజ్ సమయంలో ఒకరిద్దరిని ఇలాంటి వారిని చూసి ఉన్నాను. డైరెక్టర్ ఇచ్చిన ఇన్‌పుట్స్‌ని బట్టి, నాకున్న అవగాహనతో ఈ పాత్రలో ఒదిగిపోయే ప్రయత్నం చేశాను.

# 30 ఏళ్ల ప్రయాణం



బాలీవుడ్‌లో తన అందం, అభినయంతో అందాల భామ రాణి ముఖర్జీ ఎన్నో ఏళ్ల పాటు స్టార్ హీరోయిన్ గా కొనసాగింది. స్టార్ హీరోలందరితో నటించిన ఆమె... ఎన్నో హిట్స్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని ఫ్యామిలీ లైఫ్ లో సెటిల్ అయిన రాణి... కొంత కాలం పాటు సినిమాలకు దూరంగా ఉంది. ఇప్పుడు ఆమె మళ్లీ యాక్టింగ్ లో జోరు పెంచుతోంది. ‘మర్దానీ 3’తో ప్రేక్షకులను రాణి ముఖర్జీ పలకరించబోతోంది. రూత్‌లెస్ పోలీస్ ఆఫీసర్‌గా ఆమె నటనకు మొదటి రెండు భాగాల్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ‘మర్దానీ’ మొదటి భాగంలో అమ్మాయిల అక్రమ రవాణా చేసే ముఠాను ఎదుర్కొంటే, రెండో భాగంలో ఆడపిల్లలపై ఘోర నేరాలకు పాల్పడే సైకో కిల్లర్‌ను పట్టుకునే కథతో ఉత్కంఠ పెంచారు. ఈ రెండు సినిమాలు మంచి హిట్స్‌గా నిలిచాయి.

ఇప్పుడు అదే జోష్‌తో ‘మర్దానీ 3’ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఈసారి కూడా గర్ల్ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్న ప్రమాదకర ముఠాను అంతమొందించేందుకు శివానీ శివాజీ రాయ్ రంగంలోకి దిగబోతోంది. సామాజిక సమస్యలను గట్టిగా చూపించే కథతో మూడో భాగం మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. జనవరి 30న ‘మర్దానీ 3’ థియేటర్లలోకి రానుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇంకో విశేషం ఏమిటంటే.. రాణి ముఖర్జీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి ఈ ఏడాదితో 30 ఏళ్లు పూర్తవుతోంది. ఆ ప్రత్యేక సందర్భంగా ఆమె అభిమానులకు ఈ సినిమాను జనవరి 30న కానుకగా ఇవ్వాలని మేకర్స్ భావిస్తున్నారట. ఇటీవల ఈ సందర్భంగా రాణి ముఖర్జీ ఒక భావోద్వేగ నోట్ కూడా పంచుకుంది. తన సినీ ప్రయాణం ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని, మొదటి సినిమా ‘రాజా కీ ఆయీ హై బారాత్ణ చేసినప్పుడు తన కెరీర్ ఎలా మలుపు తిరుగుతుందో ఊహించలేదని ఆమె పేర్కొంది. ‘సాథియా’ సినిమా తన జీవితాన్ని మార్చిందని, అలాగే ‘బ్లాక్ణ, ‘బంటీ ఔర్ బబ్లీ’, ‘హమ్ తుమ్ణ, ‘నో వన్ కిల్డ్ జెస్సికా’, ‘మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే’ వంటి చిత్రాలు తన నట జీవితానికి కొత్త దిశ చూపించాయని రాణి గుర్తు చేసుకుంది. మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.



# అరవింద్ రియాక్షన్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ‘ మన శంకర వరప్రసాద్ గారు ‘. అనిల్ రావిపూడి డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. ‘భోళా శంకర్ణ వంటి డిజాస్టర్ తర్వాత చిరు నటించిన సినిమా కావడం, వరుసగా 8 బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన అనిల్ నుంచి వస్తున్న మూవీ కావడంతో ముందు నుంచే ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్ క్రియేట్ అయింది. దానికి తగ్గట్టుగానే ట్రైలర్, సాంగ్స్ హ్యూజ్ బజ్ తీసుకొచ్చాయి. దీంతో అందరిలో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి హిట్ టాక్ వచ్చింది.‘మన శంకర వరప్రసాద్ గారు’ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. దీనికి ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. 70 ఏళ్ల వయసులో చిరంజీవి తన స్వాగ్ తో అందర్నీ సర్ప్రైజ్ చేశారు. కామెడీ, డ్యాన్స్, యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టారు. ఎన్నో సంవత్సరాల తర్వాత వింటేజ్ మెగాస్టార్ ను స్క్రీన్ మీదకు తీసుకొచ్చారని మెగా అభిమానులు సంబరపడిపోతున్నారు. బాస్ ఈజ్ బ్యాక్ అంటూ పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ చిత్రానికి అగ్ర నిర్మాత అల్లు అరవింద్ రివ్యూ ఇచ్చారు. సినిమా చాలా బాగుందని అన్నారు.

ఆదివారం రాత్రి నుంచే ‘మన శంకర వరప్రసాద్ గారు’ సందడి మొదలైపోయింది. పలువురు సినీ ప్రముఖులు ప్రీమియర్ షోలు చూసి, సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అల్లు అరవింద్ కూడా చిరంజీవి సినిమా చూశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “ఇప్పుడే సినిమా చూశాను. ఆ ఎగ్జైట్మెంట్ మాటల్లో చెప్పలేను. బాస్ చించేశాడు. బాస్ ఈజ్ బాస్. ‘రౌడీ అల్లుడు’, ‘ఘరానా అల్లుడు’ వంటి ఓల్డ్ సినిమాల్లో ఆయన్ని చూసిన ఎగ్జైట్మెంట్ మళ్లీ వచ్చింది. టోటల్ నోస్టాల్జిక్ ఫీలింగ్. ఇది సూపర్ హిట్ ఫిలిం. ఎక్సలెంట్ మూవీ. బాస్ ఈజ్ బాస్ అనిపించాడు” అని అన్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.